# బాధ్యతాయుతంగా పనిచేయాలి



- నూతన సర్పంచ్‌లకు నర్సారెడ్డి పిలుపు
- మండల సర్పంచ్‌ల ఫోరం ఏర్పాటు
- అధ్యక్షునిగా శివగోని పెంటా గౌడ్

**మనోహరాబాద్, డిసెంబర్ 20 (సిరి న్యూస్) :** నమ్మకంతో గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారంతోపాటు గ్రామాలను అభివృద్ధి చేస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తూముకుంట నర్సారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పలు గ్రామాల సర్పంచులు గజ్వేల్ పార్టీ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. దీంతో నర్సారెడ్డి సర్పంచులను సన్మానించారు. అనంతరం మండల సర్పంచ్ల ఫోరం ను ఏర్పాటు చేశారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా లింగారెడ్డిపేట గ్రామ సర్పంచ్ శివగోని పెంట గౌడ్, ఉపాధ్యక్షురాలుగా మనోహరాబాద్ సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పోతారం సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండేళ్ల నుండి గ్రామాలలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, సమస్యలపై దృష్టి సారించి ప్రభుత్వం మంజూరు చేసే నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చేసుకోవాలని సర్పంచ్లకు ఆయన సూచించారు. తనను మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు . మండలంలో ఉన్న సర్పంచ్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తానని పెంటా గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెట్ల గౌరారం సర్పంచ్ దివ్య శ్రీహరి గౌడ్, కోనాయిపల్లి పిటి సర్పంచ్ మన్నే కళ్యాణ్ ముదిరాజ్, రంగయ్యపల్లి సర్పంచ్ రాణి యాదగిరి యాదవ్, దండుపల్లి సర్పంచ్ మరాఠా నాగరాజు, జీడిపల్లి సర్పంచ్ నర్సు గారి కృష్ణ, కూచారం సర్పంచ్ గుజ్జు చిత్ర రఘు, అగ్రహారం సర్పంచ్ అంబపురం వెంకటేష్, రామాయపల్లి సర్పంచ్ జక్కుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు, అన్నదానం

- ఆలయాల్లో చందన అలంకరణ, పంచామృత అభిషేకం
- భక్తి మార్గంతో మనసు ప్రశాంతత
- భగవత్ కార్యాంలో భాగస్వాములు కావాలి
- దేశాయిపేట మెట్టు రాములు శర్మ





**కౌడిపల్లి డిసెంబర్ 20 ( సిరి న్యూస్) :** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ, అలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,కుటుంబ సభ్యులు ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మాధవి, పట్లోరి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామ మాజీ ఉప సర్పంచ్ .మాధవ రావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు





# చేగుంట టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా బాల పోచయ్య





**చేగుంట డిసెంబర్ 20 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) చేగుంట మండల నూతన కమిటీని మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నగేష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.. నూతన కమిటీఅధ్యక్షులు వి.బాలపోచయ్యఉపాధ్యక్షులు కె.మెహన్. గిరిజ,ప్రధాన కార్యదర్శి మణిరామ్, కోశాధికారి శ్రీనివాస్ కార్యదర్శి గా రవిబాబు సురేష్ ఎన్నిక అనంతరం టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడు తూ టెట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి విడనాడాలని ,రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని, డిఏలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌సీసీ పరేడ్



**అల్లాదుర్గం సిరి న్యూస్ డిసెంబర్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ కే, సత్యయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్ సి సి పెరేడ్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య శిక్షకుడీగా అల్లదుర్గం పోలీస్ ప్రవీణ్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్తయ్య మాట్లాడుతూ ఎన్సిసి పెరేడ్ ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ శారీరత దారుధ్యం, మానసిక వికాసం, దేశభక్తి వంటి అంశాలు విద్యార్థులలో పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమం లు వల్ల విద్యార్థులకు ఎంతో మేలని, విద్యార్థులు చదువు తో పాటు సమాజ సేవ అలవాటు చేసుకోవాలి అని కోరారు. కళాశాల అధ్యాపకులు తుకారం, నరసింహారెడ్డి, శ్యామరావు రవీందర్, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ కుమార్ లు విద్యార్థులు పాల్గొన్నారు లు పాల్గొన్నారు

## చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**శివ్వంపేట, డిసెంబర్ 20 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ చారి ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీహర్ష శ్రీ చరణ్ సిబ్బంది రామకృష్ణ. పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.